క్లుప్తంగా

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నిడమనూరు : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి కేటీఆర్ నిడమనూరు బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. శుక్రవారం కేటీఆర్ పిలుపు మేరకు మండల నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, పార్టీ ఫిరాయింపుల గురించి చర్చించారు. అనంతరం వారితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్‌లో భగత్‌ను మళ్లీ గెలిపించుకోవాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమావేశంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, ఎంపీపీబొల్లం జయమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు వెళ్లారు.

కుటుంబ సభ్యులపై దాడి ఘటనలో వ్యక్తిపై కేసు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలో కుటుంబ సభ్యులపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది. విజయపురిటౌన్ ఎస్ఐ సురభి సంపత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చెరుకు యాదగిరి, తన తండ్రి శ్రీరాములు, తల్లి భీమమ్మ, అక్క పద్మలపై విచక్షణ రహితంగా దాడిచేసి గాయపరిచినట్లు తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు యాదగిరిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళల రక్షణకు షీటీం

మిర్యాలగూడ అర్బన్ : మహిళలకు రక్షణకు షీటీం ఉంటుందని ఏఎస్ఐ తబిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద మహిళలకు షీటీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో షీటీం ఏర్పాటు చేసిన తారువాత మహిళలకు ఎంతో భద్రత ఉందని, ఆకతాయిల ఆగడాలు అరికడుతున్నట్లు తెలిపారు. నిర్భయంగా పోలీసుకు తెలియచేయండి, నిశ్చితంగా ఉండండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు ఎండీ.మునీర్, కావ్య, ఉమ, ఫిరోజ, నందిని, అంజుమ్, స్వేత, స్వాతి, రుబీనా, మేఘన, రుహీనా, కరిష్మా, సైదమ్మ తదితరులున్నారు.

విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరణ

కొండమల్లేపల్లి : నవంబర్ 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వస్కుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కొండమల్లేపల్లిలో విశ్వరూప మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న, సైదులు, అంజయ్య, పొట్ట రాములు, తిరుపతి, విజయ్, మహేశ్, వెంకటయ్య, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి


మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో ఈనెల 23న నిర్వహించే విజయదశమి (దసరా) ఉత్సవాలను విజయవంతం చేయాలని మిర్యాలగూడ హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రెడ్డికాలనీలో శ్రీకోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు చిలుకూరి శ్యాం, కిరణ్, లక్ష్మారెడ్డి, శ్రీధర్, చిల్లంచర్ల అభి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, శివ, నక్క రవిబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి

చందంపేట : అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎంపీడీఓ రాములునాయక్ కోరారు. శుక్రవారం మండలంలోని పలు పోలింగ్‌బూత్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలను పరిశీలించి మాట్లాడారు. విద్యుత్, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.

వరి పొలంలో గడ్డిమందు పిచికారీ

● నష్టపోయానని కౌలు రైతు ఆవేదన



ఎండుగడ్డిలా మారిన పొలం

మాడుగులపల్లి : మండలంలోని గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు అనంతరెడ్డి సాగు చేస్తున్న వరి పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డిమందు పిచికారీ చేశారు. దీంతో ఈత దశలో ఉన్న పొలం ఎండు గడ్డిలా మారింది. పొలాన్ని నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా భూమి యజమానురాలికి ఆమె సోదరుడికి కొంతకాలంగా భూవివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఈ ఘటన జరగడం అనుమానాలకు తావిస్తోంది.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

● దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ : కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు గ్రామ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించి నేరెడుగొమ్ము, చందంపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ బాలునాయక్, ఆయా మండలాల అధ్యక్షులు తిరుపతయ్య, సర్వయ్య, నాయకులు హన్మానాయక్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గోవిందు, రాజవర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

కొండమల్లేపల్లి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొంది తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి రథ చక్రాలు ఆగిపోవద్దంటే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు దస్రూనాయక్, యుగేందర్‌రెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మారం రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

'పోడు' పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే

● మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



అడవిదేవులపల్లి : బంగారిగడ్డతండాలో ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు తిలకందిద్దుతున్న మహిళ

అడవిదేవుపల్లి : గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉల్సాయిపాలెం, అడవిదేవులపల్లి, చాంప్లాంతండా, కొత్తనందికొండ, జిలకర కుంటతండా, బంగారిగడ్డతండా, తాటిచెట్టుతండా, గొన్యాతండా, ఇందిరానగర్, కాల్వకట్ట, గాంధీనగర్, బంజారతండాలో నిర్వహించిన ప్రగతి యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు అడుగడుగునా హారతులతో తిలకందిద్ది మహిళలు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సమస్యతో పాటు టెయిల్‌పాండ్ భూములు కలిగిన ఈ ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మంజూరు చేయించినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూడా కేసీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, వైస్ ఎంపీపీ కురాకుల మల్లేశ్వరీగోపినాథ్, మాజీ ఎంపీపీ కురాకుల మంగమ్మ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కురాకుల చిన రామయ్య, కుర్ర శ్రీనునాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం బుచ్చయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం. సూర్యనాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోలు నాగార్జునలతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే బహుజనుల లక్ష్యం



మాట్లాడుతున్న పోలేపల్లి రాజేశ్

హాలియా : బహుజనులందరూ రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడాలని సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలేపల్లి రాజేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో సాగర్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని ఆదరించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో రాష్ట్రంలో పార్టీ బలంగా ఉందని, ఎవరూ అనుమానాలకు పోకుండా బీఎస్పీ వెంట నడవాలన్నారు. బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రమావత్ రమేష్ రాథోడ్, సహాయ కార్యదర్శి కుక్కముడి ముత్యాలు, మహిళ కన్వీనర్ బైరాగి విజయ, వివిధ మండలాల అధ్యక్షులు జిల్లా మధు, కొమ్ము రమేష్, నాయకులు మామిడి నరేందర్, దుబ్బ జ్యోతి, నగేష్ నాయక్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్

● మాజీ మంత్రి జానారెడ్డి



పెద్దవూర : పర్వేదుల సర్పంచ్ మనోహర్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జానారెడ్డి

పెద్దవూర : బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో రూ.5.60 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా సీఎం కేసీఆర్ మార్చాడని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పర్వేదుల సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి (మధు) మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పథకాలను బీఆర్ఎస్ కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొచ్చి సోనియాగాంధీకి జన్మదిన కానుకగా ఇవ్వాలన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, తన కుమారుడు కుందూరు జైవీర్‌రెడ్డిని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, రంగారెడ్డి, నాగరాజు, సాగర్‌రెడ్డి, రామకృష్ణ, పాల్గొన్నారు.

'సాగర్' అభివృద్ధి అంతా జానారెడ్డి హయాంలోనే..

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి హయాంలోనే జరిగిందని, ఈ తొమిదేళ్ల అభివృద్ధి అంతా శూన్యమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పర్వేదుల గ్రామంలో చేరికల సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, నాయకులు శంకర్‌నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ మనోహర్ రెడ్డి, రంగారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మండలంలోని పర్వేదులలో ప్రతిష్ఠించి అమ్మవారి విగ్రహం వద్ద మాజీ మంత్రి జానారెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశిస్సులు తీసుకున్నారు. వీరివెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి, రమావత్ శంకర్‌నాయక్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నిడమనూరు : మండలంలోని వెంగన్నగూడెం సర్పంచ్ పూర రవితో పాటు ఉప సర్పంచ్, 5మంది వార్డు మెంబర్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో గురువారం రాత్రి చేరారు. సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డిల సమక్షంలో వారు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, యడవెల్లి వల్లభ్‌రెడ్డి, నర్సింగ్ విజయ్, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ శివమారయ్య, యడవెల్లి నరేందర్‌రడ్డి, కొండా శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

జానారెడ్డి మెజార్టీతోనే పోటీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తనకు బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌తో పోటీ లేదని మా నాన్న కుందూరు జానారెడ్డికి అత్యధికంగా వచ్చిన 37,500 మెజార్టీతోనే తనకు పోటీ అని నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా జైవీర్‌రెడ్డికి బడాయిగడ్డ నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో క్రేన్‌తో ఆయన భారీ గజమాలతో సత్కరించారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాగం రాఘవరెడ్డి, యల్లాపురం మాజీ సర్పంచ్ కుర్ర లలితరవి నాయక్, ఎర్రచెరువుతండా ఉప సర్పంచ్ రమావత్ రమేష్ నాయక్, నెల్లికల్లు మాజీ ఎంపీటీసీ బీలు నాయక్, ఎర్రచెరువుతండా గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షా నాయక్‌తో పాటు పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, ఉపాధ్యక్షుడు నాయక్, నాయకులు లింగారెడ్డి, చిన బిక్షం, నారాయణగౌడ్, సాగర్‌రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

సీపీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం



మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ అర్బన్ : సీపీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కొందరు పనిగట్టుకుని సీపీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ పద్ధతి మానుకోవాలన్నారు. సీపీఎంకు టికెట్ వచ్చే విషయం పార్టీ రాష్ట్ర కమిటీ చూసుకుంటుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలనే లక్ష్యంతో ఇండియా కూటమిలో చేరామని, అందులో భాగంగానే దేశంలో రాష్ట్రంలో కలిసి పనిచేయాలని పార్టీలు నిర్ణయించుకున్నాయని తెలిపారు. పొత్తులతో రాష్ట్రంలో 70నుంచి 80 స్థానాల్లో కాంగ్రెస్‌కు కలిసి వస్తుందని, ఆ స్థానాల్లో సీపీఎం, సీపీఐలకు గెలుపు ఓటములు నిర్ణయించే స్థాయి ఉందన్నారు. అయితే సీపీఎంకు రెండు, మూడు చోట్ల సహకరిస్తే తప్పేంటి అని అన్నారు. పార్టీలు కలిసి పని చేయాలనుకున్నప్పుడు టికెట్ ఎవరికి వచ్చినా ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రవినాయక్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్, నాయకులు బావండ్ల పాండు, పాదూరి శశిధర్‌రెడ్డి, పాదిలనివాస్, భిక్షం, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి : మండలంలోని చెన్నారం పరిధిలోని గుర్రపుతండా గ్రామపంచాయతీ పరిధిలోని దర్గా, పన్నితండాలలో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోరుతూ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.ఖదీర్, రమావత్ రమేశ్, పసుపులేటి శివ, కుమార్, చందు, మహేశ్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణే ధ్యేయం



మాట్లాడుతున్న ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నాయకులు

మిర్యాలగూడ : వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణే ధ్యేయమని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నాయకులు ఎండీ మహమూద్‌అలీ, అహ్మద్‌చావూష్‌లు తెలిపారు. శుక్రవారం స్థానిక కుండల బజారులోని పీర్లసావడిలో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని కుండల బజారులో పెద్దపీర్ల కొట్టం, చర్చి బజారులోని ఇస్లాంపురం వద్ద చిన్న పీర్లగొట్టం ఉండేదని వాటి స్థలంలో ప్రభుత్వ సహకారంతో రూ.30లక్షల నిధులతో ఆనాడు కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఈ నిర్మాణాలు చేపట్టామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో వక్ఫ్‌బోర్డుకు నిధులు కేటాయించగా ఈ నిర్మాణాలు చేశామని, ఆనాడే ఓపెన్ టెండర్ ద్వారా షాపులను అద్దెలకిచ్చేవారమన్నారు. షాపులో 12ఏళ్ల గా అద్దెకు ఉంటున్న జమీల్ అనే యువకుడు మరో వ్యక్తి సహకారంతో తమ కాంప్లెక్స్‌లపై బోర్డు అధికారులకు ఫిర్యాదులు చేశారని, దాని ఆధారంగా అధికారులు విచారణ చేపట్టారని తెలిపారు. షాపులు కాంప్లెక్స్ తమ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు వక్ఫ్ బోర్డు పేర్కొందని, కాని దానికి వ్యతిరేకంగా తాము కోర్టును ఆశ్రయించగా యధా స్థానంలోనే నిర్వహణ చేపట్టాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. షాపులను తక్కువ కిరాయిలు చూపుతూ ఎక్కువ కిరాయిలకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కాంప్లెక్స్ ద్వారా వచ్చిన ఆదాయంలో ఏడు శాతం వక్ఫ్ బోర్డుకు చెల్లిస్తున్నామని, మిగిలిన ఆదాయం ముస్లిం మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి, ఈద్గా అభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తున్నామ న్నారు. కోర్టు ఆదేశానుసారం, కాంప్లెక్స్ నిర్వహణ తమ కమిటీ చూసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు బాబ్జాని, అబ్దుల్ మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఆర్‌కు టికెట్ కేటాయించాలని ఉరితాళ్లతో నిరసన



దామరచర్ల : మెడకు ఉరితాళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : కాంగ్రెస్ టికెట్‌ను బీఎల్ఆర్‌కు కేటాయించాలని కోరుతూ దామరచర్ల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు 'సేవ్ కాంగ్రెస్- సేవ్ మిర్యాలగూడ' నినాదంతో శుక్రవారం మెడకు ఉరితాళ్లు వేసుకోని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ధనావత్ సిద్దునాయక్ మాట్లాడుతూ ఎన్నోఏళ్ల నుంచి నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం కోసం బీఎల్ఆర్ ఎంతో కృషి చేశారన్నారు. అధికార పార్టీ ఆగడాలను భరిస్తూ తాము ఎన్నో కేసులను ఎదుర్కొన్నామని, అలాంటి కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా టికెట్‌ను సీపీఎంకు ఇవ్వకుండా బీఎల్ఆర్‌కు కేటాయించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్నయాదవ్, సర్పంచ్ బంటు కిరణ్, నాయకులు మోహన్‌నాయక్, కోటిరెడ్డి, దుర్గా ప్రసాద్, సైదానాయక్, రవినాయక్, వేణు, సురేష్, రాంబాబు, పవన్, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం హర్షణీయం



ఉద్యోగం పొందిన యువకుడిని సన్మానిస్తున్న డీవీఎన్ రెడ్డి

పెద్దవూర : కనీస సౌకర్యాలు లేని మారుమూల గ్రామంలో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం హర్షణీయమని బిల్డర్స్ అసోసియేషన్ సౌత్ జోన్ చైర్మన్ దాచిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి(డీవీఎన్‌రెడ్డి) అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్మగూడెంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులను ఆయన శాలువాలు, పూలమాలతో ఆయన శాలువాలు, సత్కరించి మాట్లాడారు. గ్రామానికి చెందిన పగడాల అంజి, చిట్టిమళ్ల నాగరాజులు కానిస్టేబుల్ ఉద్యోగం, రావు నాగరాజు విద్యుత్ శాఖ విభాగంలో సబ్ లైన్‌మెన్‌గా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీను, గ్రామస్తులు దాచిరెడ్డి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నలుగురు వ్యక్తులు బైండోవర్

నాగార్జునసాగర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గత ఎన్నికల సమయంలో ఘర్షణపడి కేసులయిన వ్యక్తులను విజయపురి టౌన్ పోలీసులు బైండోవర్ చేశారు. ఎన్నికల అయ్యే పోవరకు ఎలాంటి ఘర్షణలకు దిగమని వారితో రాయించుకోని సొంత పూచీకత్తుపై వదిలినట్లు ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపారు.

మిర్యాలగూడ అర్బన్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఎన్నికల నియమావళిలో భాగంగా శుక్రవారం పలువురు రౌడీ షీటర్లను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు టూ టౌన్ సీఐ నరసింహారావు తెలిపారు. నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముగిసిన ట్రైనీ ఏఎస్ఓల అధ్యయనం

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రి శాఖలో నూతనంగా నియామకమైన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు మిర్యాలగూడ మండలంలో అధ్యయనాన్ని శుక్రవారం ముగిసింది. గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై మిర్యాలగూడ మండలంలో నాలుగు రోజుల పర్యటనను పూర్తి చేసుకున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠధామాలు, కంపోస్టు ఎరువుల తయారీ, సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయని అడిగి తెసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఓలు రిషబ్ దహారియా, హార్దిక్ ముఖర్జీ, దిలీప్‌కుమార్, అభయ్ రాజ్‌సక్సేనాలను ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి, ఎంపీఓ టీ. వీరారెడ్డి పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.



ఏఎస్ఓలను సన్మానిస్తున్న అధికారులు

ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



హాలియా : పులిమామిడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ జయశ్రీ

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ జయశ్రీ కోరారు. ఐకేపీ ఆధ్వర్యంలో అనుముల మండలంలోని రామడుగు, పులిమామిడి, శ్రీనాథపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సరిత, ఏపీఎం కళావతి, ఏఈఓలు దేవ, అరవింద్, సీసీ సైదయ్య, మండల సమాఖ్య అధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవిగా దుర్గామాత దర్శనం



దేవరకొండ : బీఎన్ఆర్ కాలనీలో కుంకుమార్చన నిర్వహిస్తున్న భక్తులు



మిర్యాలగూడ అర్బన్ : కనకదుర్గ దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



హాలియా : వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద..



హాలియా : పూజలు నిర్వహిస్తున్న రఘువీర్‌రెడ్డి

బీఎస్పీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



బతుకమ్మలతో బీఎస్పీ మహిళా నేతలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో శుక్రవారం రాత్రి బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ముందుగా మహిళలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి తీసుకొచ్చారు. బీఎస్పీ సౌత్ జోనల్ కన్వీనర్ ఇంద్రపల్లి కవిత, జ్యోతిలతో కలిసి మహిళలు భారీగా తరలివచ్చి బతుకమ్మ ఆటా-పాట ఆడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టల దినేష్, నియోజకవర్గ ఇంచార్జీ రమేష్, పట్టణ అధ్యక్షులు గాలిబ్, కోట కాంతికుమార్, నాగేందర్‌బాబు, భరత్, విజయ్, మధు, నాగమణి పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి నుంచి సుమారు రూ.7వేల విలువ చేసే మద్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. అలాగే చింత చెట్టుతండా గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ లాలానాయక్ నుంచి 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు నడుచుకోవాలని ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ వెంకటకృష్ణ, భాస్కర్, కొండల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.